నేడు సిరిసిల్లకు సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సిరిసిల్ల, ధర్మపురి, ఉప్పల్ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ధర్మపురి, సాయంత్రం నాలుగు గంటలకు సిరిసిల్ల జనజాతర సభల్లో పాల్గొంటారు. సాయంత్రం 6.30 గంటలకు ఉప్పల్ రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారు.

PUBLIC NOTICE

It is hereby notified to general public that our Clients (i) Sri.Venkataswamappa @ R.Venkataswamy (ii) Smt.Kaveramma W/o Venkataswamappa @ R.Venkataswamy (iii) Smt. Pushpa D/o Venkataswamappa @ R.Venkataswamy (iv) Smt. Amaravathi.V D/o Venkataswamappa @ R.Venkataswamy (v) Sri. V. Nagaraju S/o Venkataswamappa @ R.Venkataswamy, all are residing at Singena Agrahara Village, Sarjapura Hobli, Ankeal Taluk, Bangalore Urban District had executed General Power of Attorney dated 09-01-2023, vide registered Document No. SRJ-4-00505/2022-23, C.D. No. SRJD1292, registered before the Sub-Registrar, Sarjapura in favour M/s. Veerabhadra Mines & Minerals Rep. by its Proprietor Krishna Reddy Sammidi, The G.P.A holder M/s. Veerabhadra Mines & Minerals Rep by its Proprietor Krishna Reddy Sammidi is acting against the interest of our clients and trying to make illegal gains over the schedule property by mismanaging it. Hence, our clients have revoked the General Power of Attorney dated 09-01-2023, vide registered document No. SRJ-4-00505/2022-23, C.D. No. SRJD1292, registered before the Sub-Registrar, Sarjapura by issuing Legal Notice to said M/s. Veerabhadra Mines & Minerals Rep by its Proprietor Krishna Reddy Sammidi.

Hence it is hereby informed to the General Public to not to handle or transact with M/s. Veerabhadra Mines & Minerals Rep by its Proprietor Krishna Reddy Sammidi with regard to the Schedule property on the Strength of the aforesaid General Power of Attorney dated 09-01-2023 as our Clients are hereby withdrawing all the powers as conferred under the said GPA dated 09-01-2023. Any person/s having any kind of claim, interest or right over the Schedule Property whatsoever, through M/s. Veerabhadra Mines & Minerals Rep by its Proprietor Krishna Reddy Sammidi, with regard to the Schedule property hereby stands cancelled and nullified without further reference.

SCHEDULE PROPERTY

All the piece and parcel of property bearing Sy.No.49 measuring to an extent of 30 guntas, situated at Singena Agrahara Village, Sarjapura Hobli, Anekal Taluk, Bangalore Urban District and bounded on: **East by :** Property belongs to Venkatesh Reddy **West by :** Property belongs to Yellappa, **North by :** Property belongs to Papanna, **South by :** Property belongs to Krishnappa.

Shivanna .R., B.Com., LLB., Advocate
No. 01, 3rd Floor, Dharmashastha Building,
Attibele Road, Anekal Town,
Bangalore-562106. Mob: 9844824482
Dated: 02-05-2024

కులగణన చేయకుండా బిజెపి కుట్ర

- రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందనే..
- ఆ పార్టీకి ఓటేస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తరు
- మోడీ కేసులకు భయపడను
- రాష్ట్రంలో ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేశాం
- ఆగస్టు 15న సిద్దిపేటకు స్వాతంత్ర్యం
- ఆ రోజే రెండు లక్షల రుణమాఫీ : సిఎం రేవంత్ రెడ్డి

సభలో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"దేశంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే.. ఎస్సి, ఎస్టి, ఒబిసిల రిజర్వేషన్లను రద్దు చేస్తుంది.. నేను మాట్లాడితే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఢిల్లీ పోలీసులతో నాపై కేసు పెట్టించారు.. కెసిఆర్ నన్ను జైలుకు పంపించినా భయపడలేదు. మోడీ పెట్టే కేసులకు భయపడతానా..? ఢిల్లీ సుల్తానులను ఎదిరించే శక్తి నాకు ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కుమురంభీం ఆసిఫాబాద్, మెదక్ జిల్లా సిద్దిపేట, కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన జనజాతర సభల్లో ముఖ్యమంత్రి ప్రసంగించారు. బిజెపి, ఆర్‌ఎస్ఎస్ కలిసి దేశంలో రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. పదేండ్లకోసారి దేశంలో జనాభా లెక్కలు తీయడంతోపాటు బలహీన తరగతుల కుల గణన చేపట్టాల్సి ఉందని తెలిపారు. కానీ, రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతో మోడీ కుట్ర చేసి 2021లో జనాభా లెక్కలు చేపట్టకుండా చేశారని విమర్శించారు. దేశంలో బిజెపికి 400 సీట్లు ఇస్తే ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిల రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దు చేసుకుంటారా..? బిజెపి ప్రభుత్వాన్ని రద్దు చేస్తారో మీరే తేల్చుకోవాలని ప్రజలకు సూచించారు. పదేళ్ల పాటు దేశాన్ని పాలించిన బిజెపి తెలంగాణకు ఎలాంటి లబ్ది చేకూర్చలేదని చెప్పారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐటిఐఆర్, సిసిఐ, ఐటిడిఎల పూర్వ వైభవం కోసం నిధులు ఇవ్వకుండా.. మోడీ, అమిత్‌షా ఈ రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు.

స్థానిక ఎంపి సోయం బాపురావు మంత్రుల వద్దకు వెళ్లి ఈ ప్రాంతానికి నిధులు ఇవ్వాలని అడిగినా పట్టించుకోలేదని చెప్పారు. గోండులకు మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని, ఈ ఎన్నికల్లో సోయంకు టికెట్ ఇవ్వకుండా బిజెపి అవమానించిందని అన్నారు. అమిత్‌షా, కేసీఆర్‌లాగా గోడం నగేష్ కూడా ఓ దొరనేనని అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు పెంచుతుందని చెప్పారు.

పదేండ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ చేసిందేమీలేదన్నారు. కుమురంభీం ప్రాజెక్టుకు కాల్వల నిర్మాణం చేపట్టలేదని, పోడు భూములు, సాగునీటి సమస్య, వంతెనల నిర్మాణాలను పట్టించుకోకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఇక్కడ 17సార్లు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఒక్కసారి కూడా ఇతర పార్టీలు మహిళలకు టికెట్ కేటాయించలేదని.. కాంగ్రెస్ తొలిసారి మహిళకు టికెట్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఆదిలాబాద్ ప్రాంతంపై సుగుణక్కకు పూర్తిగా అవగాహన ఉందని, సమస్యల పట్ల చిత్తశుద్ధి, పోరాడే తెగింపు ఉందని, లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదు అమలు చేశామని చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో 4.50లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. బిజెపికి ఓటేస్తే రిజర్వేషన్ల మీద పోటు పొడిచినట్లేనని చెప్పారు. ఆసిఫాబాద్ సభలో మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, అభ్యర్థి ఆత్రం సుగుణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్ పాల్గొన్నారు.

బిజెపి, బిఆర్ఎస్ రాత్రిపూట ఒక్కటే..

'ఆగస్టు 15లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాను. సిద్దిపేట శనీశ్వరరావు హరీశ్‌రావు రాజీనామా చేస్తే సిద్దిపేట ప్రజలకు కూడా స్వాతంత్ర్యం వస్తుంది. అదే రోజు రైతులు రుణాల నుంచి విముక్తి పొందుతారు' అని రేవంత్ రెడ్డి అన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో భాగంగా సిద్దిపేట పట్టణంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సిఎం ప్రసంగించారు. గతంలో ఇందిరా గాంధీని మెదక్ నుంచి గెలిపిస్తే ఆమె ప్రధానై.. వందలాది ఫ్యాక్టరీలను ఇచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఢిల్లీ దొర మోడీ, దుబ్బాక దొర రఘునందన్‌రావు ఇక్కడి ప్రజలకు ఇచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. బీఆర్ఎస్, బిజెపి పగటిపూట వేర్వేరు పార్టీలు అని.. రాత్రిపూట రెండూ ఒకటేనని ఆరోపించారు. సొంత భూములు గుంజుకొని, ఏటిగడ్డ కిష్టాపూర్ రైతులకు బేడీలు వేయించి, వందల ఎకరాలు ఆక్రమించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని డిపాజిట్ రాకుండా ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆనాడు కాశీం రజ్వీ ఎలాగో.. మామ అల్లుళ్లకు వెంకట్రామిరెడ్డి కూడా అలాంటి వాడేనని విమర్శించారు. మొదటిసారి గడీలను బద్దలు కొట్టే అవకాశం సిద్దిపేట ప్రజలకు వచ్చిందన్నారు. 45 ఏండ్లు మామా అల్లుళ్ళు సిద్దిపేటకు శనిలా దాపురించారన్నారు. కరీంనగర్ నుంచి వచ్చిన వెంకట్రామిరెడ్డికి ఇక్కడ అవకాశం ఎందుకు ఇచ్చారని, పోటీలో ఉండటానికి సిద్దిపేట ప్రాంతంలో ఒక్కరూ లేరా అని ప్రశ్నించారు. నీలం మధును లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మధు గెలిస్తే ముదిరాజులకు మంత్రి పదవి ఇస్తామని, బిసి డి నుంచి ఏలో చేరుస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు మంత్రి కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరామ్, పూజల హరికృష్ణ, నీలం మధు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్, నాయకులు నర్సారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, ఎలక్షన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, అద్దంకి దయాకర్, మదన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

పని దినాలతోపాటు, కూలి పెంపు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

దేశంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలకు పని దినాలతోపాటు రోజువారీ కూలి పెంపుదల చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భరోసా ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణతో కలిసి గురువారం పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి దఫాలో ఇల్లు మంజూరు చేస్తామని గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ పదేళ్లుగా ఉపాధి హామీ నిధులు తగ్గించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 100 రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు, రోజుకు కూలీల వేతనం రూ.400కు పెంచుతామన్నారు. మంత్రి దుద్దిళ్ల ఆశీర్వాదంతో ఇక్కడ నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో పేదల కోసం ఐదు న్యాయ గ్యారంటీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రవేశపెట్టారని వివరించారు. పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అధిక ధరలు, నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. తనను ఆదరించి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 81/2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,
Macherla Branch Represented by its,
Legal Officer.
.... **Disputant**
A N D
Shaik Nagu & Other
.... **Opponents**
To
1. Shaik Nagu, S/o. Babu, Age: 38years, Occ: Business, R/o. H,No.3-58, Vijayapuri South, (Nagarjuna Sagar), Macherla mandal, Guntur District.
2. Shaik Jani Basha, S/o. Mastan Vali, Age: 43years, Occ: Driver, R/o. H.No.E-2006, HillColony, Vijayapuri North, Nagarjuna Sagar, Nellikal, Nalgonda District.
3. Shaik Ayesha Begum, W/o. Kaleshavali, Age:59 years, Occ: Sub-Ordinate, R/o.H.No 3-58, Vijayapuri South, (Nagarjuna Sagar), Macherla mandal, Guntur District.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024

Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE, Guntur Dist.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 80/2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,
Macherla Branch Represented by its,
Legal Officer.
.... **Disputant**
A N D
Kalukuri Mattaiah, & Other
.... **Opponents**
To
1. Kalukuri Mattaiah, S/o. Deveed, Age: 46 years,Occ:Business, R/o.H.No 57, Hill Colony. Nagarjuna Sagar, Nalgonda District.
2. Muthamsetty Ramana Rao, S/o. Jalanaidu, Age: 46 years, Occ: Attender, R/o.H.No B/533, Hill Colony, Nagarjuna Sagar, Nalgonda District.
3. Gudipalli Mallaiah, S/o.Somaiah, Age:47years, Occ: Watch Man, R/o.H.No B2/354, Hill Colony, Nagarjuna Sagar, Nalgonda District.
4. Penumuchu Madhava Rao, S/o. Anjaneyulu, Age: 45years, Occ: Natco, R/o.H.No B/2040, Hill Colony, Nagarjuna Sagar, Nalgonda District.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024

Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు
ఐ.ఎ. నెం. 732/2022 అండ్
ఓ.యస్. నెం. 174/2022

బిట్వీన్
గుత్తా లక్ష్మి .... పిటీషనర్ / వాది
మరియు
1. మాలెంపాటి రమాదేవి భర్త : లేటు శ్రీనివాసరావు, వయస్సు : 49 సం॥
2. మాలెంపాటి పునీత్, తండ్రి లేటు శ్రీనివాసరావు, వయస్సు 27 సం॥లు,
1, 2 నివాసం ఇందు గ్రేటర్ కమ్యూనిటీ 8వ ఫ్లోర్, వసంత్‌నగర్, కె.పి.హెచ్.పి.కాలనీ, హైదరాబాద్.
.... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

పై నెంబర్ గల దావాలో మీరు రెస్పాండెంట్స్ మరియు ప్రతివాదులు 1, 2 అయివున్నారు. శ్రీ కోర్టువారి నుంచి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్య పూర్వకంగా మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేదీ 10-5-2024వ తేదీన వాయిదా వున్నదని తెలియజేయడమైనది. కావున వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసు కోవలసినది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించబడునని తెలియజేయ డమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 10-5-2024

డి.వి.నాగరాజు,
రెస్పాండెంట్స్/వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

ఎన్నికల విధుల్లో నిక్కచ్చిగా వ్యవహరించండి

- పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల సంఘం డిసి నితీష్ వ్యాస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఈ నెల 13న జరగనున్న లోకసభ ఎన్నికల్లో పక్షపాతానికి ఆస్కారం లేకుండా నిక్కచ్చిగా వ్యవహరించాలని కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ నితీష్ వ్యాస్ సూచించారు. గురువారం న్యూ ఢిల్లీలోని ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుంచి వ్యాస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్, సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్, వ్యయ నోడల్ అధికారి సంజయ్ జైన్, అదనపు కమిషనర్ లోకేష్ కుమార్, సంయుక్త కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, 17 లోక్‌సభ నియోజకవర్గాల పరిశీలకులు, జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్‌లు (ఎస్‌పిలు), రిటర్నింగ్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణపై నితీష్ దిశా నిర్దేశం చేశారు. ఎపిక్ కార్డులు, బ్యాలెట్ బాక్స్‌ల పంపిణీ, పోలింగ్ స్టేషన్లలో త్రాగునీరు, ఇతర సౌకర్యాల ఏర్పాటు, ప్రత్యేక వైద్య బృందాలు, స్ట్రాంగ్ రూమ్‌లకు కల్పించాల్సిన భద్రత తదితరాంశాలు పరిశీలించి ఏమైనా పొరపాట్లు ఉంటే సరి చేయాలని ఆదేశించారు. ఎన్నికల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకం గా వ్యవహరించాలనీ, విమర్శలకు ఆస్కారం లేకుండా ప్రతి అభ్యర్థిని, రాజకీయ పార్టీని సమానంగా చూడాలని సూచించారు. ప్రజలు, పార్టీలు, సంస్థల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్‌కు ముందు 72 గంటల సమయం కీలకమనీ, ఆ దశలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధి నిర్వహణలో పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా భద్రతా చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ఎన్నికల అధికారులు ఈ సందర్భంగా నితీష్ వ్యాస్‌కు వివరించారు.

కవులు, రచయితలపై
మతోన్మాదుల దాడి దుర్మార్గం ఐద్వా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కవులు, రచయితలపై మతోన్మాద ఎబివిపి, బిజెపి మూకల దాడి అమానుషమని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో "లౌకిక విలువలు- సాహిత్యం" అనే అంశంపై "సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్" ప్రజాస్వామ్య యుతంగా సదస్సు దానిపై ఆరాచకశక్తులు దాడి చేయటం దుర్మార్గమని పేర్కొన్నారు. దాడికి పాల్పడ్డ వారిని తక్షణమే అరెస్టు చేసి చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాల మేరకు, భావ ప్రకటనా స్వేచ్ఛలో భాగంగా, అభిప్రాయాలను వెల్లడించడంలో తప్పేంటని ప్రశ్నించారు. రోజు రోజుకూ పతనమవుతున్న రాజ్యాంగ, లౌకిక విలువలను కాపాడుకోవాలని కవులు, రచయితలు, మేధావులు సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరమ్‌గా చర్చించటం నేరం ఎలా అవుతుందని ప్రశ్నించారు. అది ఒక సామాజిక బాధ్యతగా అర్థం చేసుకోవాలని సూచించారు. కానీ..సంఘ్‌పరివార్ శక్తులు సమావేశ మందిరం లోకి జొరబడి, కవులను, రచయితలను పరుష పదజాలంతో దూషిస్తూ, పోలీసుల సాక్షిగానే ఫ్లెక్సీలు చింపి వేశారనీ, కుర్చీలు చిందరవందర చేస్తూ నానా భీభత్సం సృష్టించటం ఆందోళన కరమని తెలిపారు. పోలీసుల సాక్షిగానే డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్ కుమార్ సూఫీ, మెర్సీమార్గరెట్, ప్రొఫెసర్ క్యాతాయిని, భూపతి వెంకటేశ్వర్లతో పాటు ఇతరులపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. దీన్ని ప్రజాస్వామిక,లౌకిక శక్తులు ఖండించాలని చేశారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 69/2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,
Piduguralla Branch Represented by its,
Legal Officer.
.... **Disputant**
A N D
Shaik Abdul Raheem & Other
.... **Opponents**
To
1. Shaik Abdul Raheem, S/o. Nagul Meera, Age: 36 years, Occ: Conductor, R/o. H.No 3- 199/4, Nayanaga, Ananthagiri Road, Kodad Town, Suryapet District.
2. Vempati Yadagiri, S/o. Vempati Prakasham, Age: 37 years, Occ: School Assistant, R/o. H.No 3-76, Venugopalapuram village, Nadigudem mandal, SuryapetDistrict.
3. Kandukuri Uppalaiah, S/o. Pedda Venklateswarlu, Age: 37 years, Occ. Conductor, R/o.8- 48, Jagajevan Nagar Colony, Chilukuru village and mandal, Suryapet District.
4. Pooduri Saidulu, S/o.Satyanarayana, Age: 46 years, Occ: Conductor, R/o H.No 4-55, NarasimhaPuram, Urlugunda, Mothey mandal, Suryapet District.
5. Bhanothu Nagaraju, S/o. Lakma, Age:36 years, Occ. Conductor, R/o. H-No. 2-6/1, Main Bazaar, Tuljaraopet, Vallabhapuram, Chiveemla mandal, Suryapet District.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024

Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

ఆ పార్టీలకు ఆ దమ్ముందా?

- కుల, మతాల పేర్లు చెప్పకుండా.. డబ్బులు పంచకుండా గెలుస్తారా?
- కమ్యూనిస్టులు గెలిస్తేనే పేదలకు న్యాయం
- గెలిపిస్తే.. చేర్యాల నియోజకవర్గ సాధనకు పోరాటం
- పేదల సుఖసంతోషాలు కోరే పార్టీ సిపిఎం
- ఎన్నికల ప్రచారంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కులం, మతాల పేరు చెప్పకుండా.. ఓటర్లకు డబ్బులు పంచకుండా బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులకు గెలిచే దమ్ముందా అని సిపిఎం భువనగిరి ఎంపి అభ్యర్థి ఎండి జహంగీర్ సవాల్ విసిరారు. గురువారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల, అయినాపూర్ గ్రామాల్లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, ఎండీ అబ్బాస్, సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు ఆముదాల మల్లారెడ్డి, మోకు కనకరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామగ్రామాన సిపిఎం అభ్యర్థికి ఘనస్వాగతం లభించింది. పీఎన్ఎం కళా బృందాలు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో గతంలో ఎంపీలుగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బూరనర్సయ్యగౌడ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. ఒక్కసారి సిపిఎంని గెలిపిస్తే చేర్యాల నియోజకవర్గాన్ని సాధించేందుకు పోరాటం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు కనీసం ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల సుఖ సంతోషాలను కోరుకునేది, పేదల కోసం ఆస్తులను, జీవితాలను త్యాగాలు చేసిన పార్టీగా సిపిఎం చరిత్రలో నిలిచిపోయిందని, అలాంటి పార్టీ గెలిస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఓట్లు వేరే పార్టీలకు వేసి పోరాటాలు తాము చేస్తే సమస్యలు పరిష్కారం కావన్నారు. ప్రస్తుతం పార్లమెంటులో 370 మంది ఎంపీలు శతకోటీశ్వరులు, 306 మంది ఎంపిల మీద వివిధ రకాల కేసులు ఉన్నాయని తెలిపారు. డబ్బున్నోడు గెలిస్తే.. పేదలను పట్టించుకోరని, వారి ఆస్తులు కాపాడుకోవడానికి పనిచేస్తారన్నారు. పార్లమెంటుకు నిజాయితీపరులు, పోరాటాలు, ప్రజల కష్టాలు తెలిసినవారు పోవాలని, అందుకు సిపిఎం అభ్యర్థిగా తనను గెలిపిస్తే పేదల కోసం గళం విప్పుతానన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కరాములు మాట్లాడుతూ.. బిజెపి పదేండ్ల పాలన అభివృద్ధి ఉద్యోగ కల్పన లేకుండా కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టి కాలం గడిపిందని అన్నారు. యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసినందుకు, గ్యాస్, నిత్యవసరాల ధరలు పెంచినందుకు, రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చినందుకు, కార్మిక చట్టాలు నిర్వీర్యం చేసినందుకు, అదానీ అంబానీల ఆస్తులు పెంచినందుకు బిజెపి పార్టీకి మళ్లీ ఓట్లు వేయాలా అని ప్రశ్నించారు. ఈసారి దేవుడి పేరుతో ఓట్లు అడగాలని చూస్తున్న మతోన్మాద బిజెపిని ఓడించి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎంను గెలిపిస్తే.. చేర్యాల నియోజకవర్గ ఏర్పాటు, రెవెన్యూ డివిజన్, కొమురవెల్లిలో జరుగుతున్న అవినీతి అక్రమాల సమస్యలపై పోరాటం నిర్వహించి సాధిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అడివయ్య, మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, గోపాలస్వామి, భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు తాడూరు రవీందర్, సర్పంచ్ అత్తిని శారద, దాసరిప్రశాంత్, తేలు ఇస్తారి, వుల్లంపల్లి నరసవ్వ, సాయిలు, సురేందర్‌రెడ్డి, బాలరాజు, దేవకుమార్, లావణ్య, విగ్నేశ్వరి, నవనీత, పద్మ, కర్రోళ్లఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దావా నోటీసు
మహారాజశ్రీ రేపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
O.S.No : 130/2022

Between.
పాతూరి వెంకట రమణ ..... వాది
V/s
పాతూరి వెంకట రామశాస్త్రి వగైరా .... ప్రతివాదులు
To
D2)పాతూరి మృత్యుంజయ శాస్త్రి
S/o. లేటు రాధాకృష్ణమూర్తి, రిటైర్డ్ ఉద్యోగి.
Flat No:510, శ్రీల టవర్స్, బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రక్కన, హైదర్‌నగర్, హైదరాబాద్.
D4)కొత్తపల్లి రాజశేఖర్ S/o.కృష్ణమూర్తి ఉద్యోగం
House No:29-1503/7, రోడ్ నెం.2 వెస్ట్ కాకతీయ నగర్,నేరేడ్‌మెట్, హైదరాబాద్-500061
D6)కొత్తపల్లి పద్మశ్రీ W/o.లేటు చావలి సూర్య సుబ్రహ్మణ్యం (D/o. కొత్తపల్లి కృష్ణమూర్తి) ఉద్యోగం.
House No. 29-1503/7, రోడ్ నెం.2 వెస్ట్ కాకతీయనగర్, నేరేడ్‌మెట్, హైదరాబాద్-500061
D7)పాతూరి శ్రీలక్ష్మిW/o.వెంకట శివ సుబ్రహ్మణ్యం (D/o.కొత్తపల్లి కృష్ణమూర్తి)గృహిణి.
House No. 29-1503/7, రోడ్ నెం.2 వెస్ట్ కాకతీయ నగర్, నేరేడ్‌మెట్, హైదరాబాద్ 500061
D8)వంకాయల లలిత W/o. నరసింహం (D/o. కొత్తపల్లి కృష్ణమూర్తి) ఉద్యోగం.
Flat No-25, House No-2-4-123/1/11/A, శ్రీనివాస్ హైట్స్, Street No-1 సెవెన్ హిల్స్ కాలనీ, ఉప్పల్, హైదరాబాద్ 500039

పై నెంబరు దావాను వాది మీపై పార్టిషన్, డిక్లరేషన్ మరియు ఇంజంక్షన్ వగైరా పరిహారములు కోరుచూ దాఖలు చేసి శ్రీకోర్టు వారి ద్వారా మరియు పోస్టు ద్వారా, ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు జారీ చేయుటకు ఉత్తర్వులు ఇచ్చి ది.13-05-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ది. 13-5-2024 తేదీన పై కోర్టు వారి ఎదుట ఉ. 10:30 గంటలకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను లేని యెడల కోర్టు వారు దావాను మీ పరోక్షమున తీర్మానించెదరు.

వాయిదా తేదీ :13-05-2024.
రేపల్లె

పి.ఎన్.బి శర్మ
వాది తరపు న్యాయవాది
రేపల్లె.

ప్రభుత్వ పాఠశాలల్లో అంతరాలు లేని విద్య

- బలోపేతానికి ప్రభుత్వాలు కృషి చేయాలి
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లోనే అంతరాలు లేని విద్య అందుతుందని, ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ జాతీయ నేత, పిడిఎఫ్ ఎమ్మెల్సీల మాజీ కన్వీనర్ దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి సభ గురువారం యాదాద్రి- భువనగిరి జిల్లా యాదాద్రి క్షేత్ర విల్లా ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలన్నారు. విద్య ద్వారా విద్యార్థులకు సంపూర్ణ వికాసం కలగాలని, సామాజిక, మానసిక, శారీరక అభివృద్ధి జరగాలని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే సమాజానికి అవసరమైన అంతరాలు లేని విద్య అందుతోందని, ప్రజాస్వామ్యయుత వాతావరణం కల్పించబడుతుందని చెప్పారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచుకునే అవకాశం కల్పించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి ఉపాధ్యాయులు ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి కనీసం 18 మంది విద్యార్థులు ఉండే విధంగా కృషి చేయాలని, పాఠశాలల రీఆర్గనైజేషన్ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఉద్యమాన్ని జాతీయస్థాయికి విస్తరించి విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు దాచూరి రామిరెడ్డి స్ఫూర్తి ఉద్యమానికి ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పెండింగ్ డీఏ వెంటనే ప్రకటించాలని కోరారు. ప్రమోషన్ల కోసం తప్పనిసరి చేసిన టెట్ నిర్వహణపై సర్వీస్‌లో ఉన్న టీచర్ల ఆందోళనపై వివరణ ఇచ్చి సందేహాలను తొలగించాలన్నారు. టెట్ నుంచి సర్వీస్ టీచర్లను మినహాయించాలని, సాధ్యాసాధ్యాలు చూడాలని కోరుతూ ఎమ్మెల్సీ నేతృత్వంలో ఎన్‌సీటీఈకి ప్రాతినిధ్యం చేయడానికి ఢిల్లీ వెళుతున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటినీ ఎప్పటికప్పుడూ రిలీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యుటీఎఫ్ నిర్వహిస్తున్న కుటుంబ సంక్షేమ నిధి ఉపాధ్యాయ కుటుంబాలకు ఎంతో సహకారిగా ఉన్నదని, ఇప్పటివరకు 21 మందికి ఆరు లక్షల చొప్పున బెనిఫిట్స్ అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు, సిహెచ్ దుర్గ భవాని, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక సంపాదకులు పి మాణిక్ రెడ్డి, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వెంకట్, నాగమణి, రాజశేఖర్ రెడ్డి, ఇ గాలయ్య, డి.సత్యానంద్, కె.సోమశేఖర్, శాంతి కుమారి, ఆర్.రంజిత్ కుమార్, వై.జ్ఞాన మంజరి, కె.రవికుమార్, 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్లు పాల్గొన్నారు.

కొంతమందికి ఎక్కువగా... కొంత మందికి తక్కువగా...

హైదరాబాద్ : తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీసాక్స్) ఉద్యోగుల ఖాతాల్లో గందరగోళం చోటు చేసుకుంది. వీరిలో అత్యధిక మంది ఉద్యోగులు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేసే వారు. ఒకవైపు పని భారం పెరుగుతున్న వారికొస్తున్న జీతాలు చాలీచాలక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు సొసైటీ ప్రధాన కార్యాలయం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం మరింత కుంగదీస్తున్నది. ఏప్రిల్ నెల జీతాలు కొంత మందికి ఎక్కువగా, కొంత మందికి తక్కువగా ఖాతాల్లో జమ అయ్యాయి. ఒకే క్యాడర్‌లో పని చేస్తున్న ఉద్యోగుల్లో కొంత మందికి ప్రొఫెషనల్ ట్యాక్స్ మినహాయించి, మరికొంత మందికి మినహాయించకుండా వేయడంపై ఉద్యోగులు ఆశ్చర్యం చేస్తున్నారు. టీశాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా కె.హైమావతి నియమితులయ్యాక ఉద్యోగుల పని, ప్రయోజనాల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలకు వారి నుంచి మన్ననలు అందుకున్నారు. ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలచ్చే విధంగా చర్యలు తీసుకుని అమలు చేస్తుండటం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 75/2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,
Sattenapalli Branch Represented by its,
Legal Officer. .
.... **Disputant**
A N D
YEKULA RAJA SEKHAR, & Other
.... **Opponents**
To
1. YEKULA RAJA SEKHAR, S/o. PRABHAKARA RAO, aged about: 45years, Occ: BUSINESS, R/o. 2-181, RENTAPALLA VILLAGE, SATTENAPLLI POST MD, GUNTUR, A.P.
2. PALLAM SRINIVASA RAO, S/o. VEERA SWAMY, aged about 49 years, Occ: TEACHER, R/o. 10-39-8, ROAD NO.I, VIDYA NAGAR, SANGAREDDY,T.G.
3. YEKULA GNANA MANJARI, W/o. SRINIVASA RAO, aged about 48 years, Occ: TEACHER, R/o. 10-39-8, ROAD NO I, VIDYA NAGAR, SANGAREDDY, T.G.
4. HOTKAR BHEEM RAO, S/o. RAM CHANDAR, aged about 45 years, Occ: TEACHER, R/o. 3-174, GOWTHAM NAGAR, NEAR HANUMAN TEMPLE, PATANCHERU,MEDAK,TELANGANA.
5. BEGARI SAILU, S/o. BHOOMAIAH, aged about 39 years, Occ: TEACHER, R/o. 7-43,LIGPHASE-I, APHBCOLONY, POTHIREDDYPALLI,MEDAK,T.G.
6. THONDURU LAXMA REDDY, S/o. BALAKRIKSHNA REDDY, aged about 49 years, Occ: TEACHER, R/o. 5-1-21/7, SHANTHI NAGAR, SANGAREDDY, MEDAK,TELANGANA.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024

Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

మోడీ నిరంకుశత్వాన్ని ప్రశ్నించాలి

- తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, ప్రొ హరగోపాల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పదేళ్లుగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం సాగిస్తున్న ఫాసిస్టు పాలనను, ఆర్థిక విధానాలను, అవినీతిని లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రజలు ప్రశ్నించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిపిజెఎసి) రాష్ట్ర కన్వీనర్, ప్రొఫెసర్ జి.హరగోపాల్ పిలుపునిచ్చారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. టిపిజెఎసి ఆధ్వర్యంలో మే 2 నుంచి 11 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న 10 రోజుల ప్రచార కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ ఎం.కోదండరామ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.. ప్రజల నిజమైన ఆకాంక్షలను ఎన్నికల్లో ప్రచారంలోకి తీసుకురాకుండా బిజెపి నాయకులు, ప్రధాని మోడీ ముస్లిములు, మంగళ సూత్రాలు లాంటి అంశాలను ప్రస్తావిస్తూ.. చర్చను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళా తీసిందని, నిరుద్యోగం, ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు నిత్య జీవిత సమస్యలతో పోరాడుతున్నారని, కానీ వీటిని పట్టించుకోకుండా మతం, దేవుడు, ముస్లిములపై విద్వేషం పునాదిగా మోడీ ప్రచారం సాగిస్తున్నారని, దీనిని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొ హరగోపాల్

ప్రొఫెసర్ రమా మేల్కొటె మాట్లాడుతూ.. బిజెపి నాయకులు కనీస నైతిక విలువలు లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. బెంగళూర్‌లో బిజెపి భాగస్వామ్య పార్టీ నాయకుడు, స్త్రీలపై ఎంపి జరిపిన లైంగిక దాడులు జుగుప్సాకరంగా ఉన్నాయని, అలాంటి వ్యక్తికి మోడీ ప్రచారం చేశారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు మత సామరస్యంతో జీవించారని, ఇప్పుడు ఆ వాతావరణంలో బిజెపి నాయకులు విద్వేషం నింపేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలంగాణ

జన సమితి అధ్యక్షులు, ప్రొఫెసర్ ఎం కోదండరామ్ మాట్లాడుతూ.. మోడీ ఆర్థిక విధానాల వల్ల కొంత మంది దేశ సంపద దోచుకుని బిలియనీర్లుగా మారారని, పేదలు మరింత పేదరికంలో పేదరికంలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు బాగా పెరిగిపోయాయన్నారు. ఈ సమయంలో బిజెపి కేంద్రంలో మళ్లీ అధికారంలోకి రాకుండా ప్రజలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత్ జోడో అభియాన్ జాతీయ నాయకులు కురుగంటి కవిత, టిపిజెఎసి కో-కన్వీనర్లు కన్నెగంటి రవి, రవిచందర్, మైసా శ్రీనివాస్, బి జ్యోతి, వి కిరణ్ కుమార్, కరుణాకర్ దేశయ్, నాయకులు ముత్తయ్య, రామగిరి, ప్రకాష్, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ వనమాల, ప్రొఫెసర్ సుకుమార్, అనిశెట్టి శంకర్, మహిళా రైతుల హక్కుల వేదిక నాయకులు డాక్టర్ రుక్మిణీరావు, విరసం నాయకులు రాము పాల్గొన్నారు.

జూన్ 3 నుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

- ఫీజు చెల్లింపునకు తుదిగడువు 16

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చేనెల మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అదేనెల 13 వరకు జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు గురువారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాల కోసం ఎదురుచూడకుండా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించాలని కోరారు. ఫీజు చెల్లింపునకు తుది గడువు ఈనెల 16 వరకు ఉందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.50తో పరీక్ష నిర్వహించే రెండు రోజుల ముందు వరకు చెల్లించే అవకాశముందని తెలిపారు. మూడు కంటే తక్కువ సబ్జెక్టులుంటే రూ.110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులుంటే రూ.125 ఫీజు చెల్లించాలని కోరారు.

టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్

తేదీ	సబ్జెక్టు
జూన్ 3న	ఫస్ట్ లాంగ్వేజ్
జూన్ 5న	సెకండ్ లాంగ్వేజ్
జూన్ 6న	థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
జూన్ 7న	మ్యాథమెటిక్స్
జూన్ 8న	సైన్స్ (పార్ట్-1 ఫిజికల్ సైన్స్)
జూన్ 10న	సైన్స్ (పార్ట్-2 బయలాజికల్ సైన్స్)
జూన్ 11న	సోషల్ స్టడీస్
జూన్ 12న	ఒఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్)
జూన్ 13న	ఒఎస్ఎస్‌సి మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్)

'ఇంటర్' సప్లిమెంటరీ గడువు రేపటి వరకు పొడిగింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును ప్రభుత్వం శనివారం వరకు పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజును సకాలంలో చెల్లించాలని కోరారు. జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లు విద్యార్థుల నుంచి ఫీజు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుంచి వచ్చేనెల ఒకటో తేదీ వరకు జరగనున్న విషయం తెలిసిందే. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయి.

అవెవా సెంటర్ ఏర్పాటు

హైదరాబాద్ : ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అవెవా హైదరాబాద్‌లో తన అత్యాధునిక కస్టమర్ ఎక్స్ పీరియెన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. నగరంలోని అవెవా వారి అతిపెద్ద, అడ్వాన్స్‌డ్ ఆర్‌అండ్‌డి ల్యాబ్ అని.. ఇందులో 1200 మందికి పైగా టెక్నాలజిస్టులు పనిచేస్తారని సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా అవెవా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సూ క్వెన్స్ తెలిపారు. హైదరాబాద్ కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ తమ అధునాతన పారిశ్రామిక పరిశోధన, అభివద్ధిని ప్రదర్శిస్తుందన్నారు. సెంట్రలైజ్డ్ కమాండ్ అండ్ కంట్రోల్ సామర్థ్యాలు, ఆర్ అండ్ డీ ఇంజినీరింగ్ సర్వీసెస్, క్లౌడ్ డెవ్ ఆప్స్, టెక్నికల్ సపోర్ట్ వంటి సేవలను అందిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తమకు ఇలాంటివి ఆరు సెంటర్లు మాత్రమే ఉన్నాయన్నారు.

హిమాలయ నుంచి రీ-హైడ్రేట్ ఎలక్ట్రోలైట్ డ్రింక్

న్యూఢిల్లీ : అలసట, రీ-హైడ్రేషన్ ఎదుర్కొనేందుకు కొత్తగా రీ-హైడ్రేట్ పానియాన్ని విడుదల చేసినట్లు హిమాలయ వెల్‌నెస్ కంపెనీ తెలిపింది. ఆపిల్, ఆరెంజ్ రుచులలో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఎలక్ట్రోలైట్ పానీయం, శరీరం కోల్పోయిన పోషకాలను వేగంగా తిరిగి భర్తీ చేసేందుకు తయారు చేయగా, వినియోగదారులకు తాజాదనాన్ని ఇస్తుందని ఆ కంపెనీ ప్రతినిధి వికాస్ బన్సీ తెలిపారు.

మే 17 నుంచి ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో

- హరిత భవనాలపై అవగాహన పెరగాలి
- నేషనల్ వైస్ ఛైర్మన్ సి శేఖర్ రెడ్డి వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్

ఐజిబిసి ప్రాపర్టీ షో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆ సంస్థ ప్రతినిధులు

దేశంలో హరిత భవనాలపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని ఐజిబిసి నేషనల్ వైస్ చైర్మన్ సి శేఖర్ రెడ్డి అన్నారు. వీటితో పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఐజిబిసి హైదరాబాద్ చాప్టర్ కో చైర్మన్ జి శ్రీనివాస్ మూర్తి, ఐజిబిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం ఆనంద్, సీనియర్ కౌన్సెలర్ సందీప్ వుల్లికంటతో కలిసి శేఖర్ రెడ్డి ప్రాపర్టీ షో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో 2వ ఎడిషన్ వివరాలను వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగరంలోని హైటెక్స్‌లో మే 17, 18, 19 తేదిల్లో నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో గ్రీన్ బిల్డింగ్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. రాష్ట్రంలో గతేడాది 730 గ్రీన్ ప్రాజెక్టులుండగా.. ఈ ఏడాది 860కి చేరాయని తెలిపారు. ఇవి రెండు, మూడు రెట్లు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఐజిబిసిలో దేశ వ్యాప్తంగా 13,380 పైగా ప్రాజెక్టులు రిజిస్టర్ అయి ఉన్నాయన్నారు. వీటి వైశాల్యం 1167 కోట్లుగా ఉందన్నారు. ఐజిబిసికి ఇదొక్క పెద్ద మైలురాయి అన్నారు. పర్యావరణహిత నిర్మాణాల్లో ప్రపంచంలోనే భారత్ రెండో అతిపెద్ద దేశంగా ఉందన్నారు. ప్రధానంగా నీరు, విద్యుత్ ఆదాతో పాటు గాలి, పగటి వెలుతురు పడేలా చూడటంతో పాటుగా నిర్మాణ వ్యర్థాల తగ్గింపు ఐజిబిసి ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హరిత కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, వనరుల పరిరక్షణ అనే రాష్ట్ర ప్రభుత్వ విస్తృత లక్ష్యాలకు అనుగుణంగా ప్రజల్లో ఈ విషయంపై అవగాహన కల్పించడం, గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను అనుసరించడాన్ని ప్రోత్సహించడం తమ లక్ష్యమన్నారు. గత కొన్నేళ్లుగా హైదరాబాద్ గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టుల పరంగా ఎంతగానో మార్పు చెందిందన్నారు.

బిఆర్ఎస్ నుండి సిపిఎంలోకి భారీ చేరికలు

- పేదల కోసమే నిరంతరం పోరాడుతాం
- బిజెపిని ఓడించండి : బొట్ల చక్రపాణి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హన్మకొండ నగరంలో పేదల కాలనీల అభివృద్ధి, పట్టాలు వచ్చేంతవరకు సిపిఎం నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు మంద మల్లేశం ఆధ్వర్యంలో హన్మకొండలోని భగత్ సింగ్ కాలనీకి చెందిన సుమారు 200 కుటుంబాలు గురువారం రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో సిపిఎంలో చేరారు. వారికి ఆ పార్టీ కండువా కప్పి సిపిఎంలోకి జిల్లా కార్యదర్శి, కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల చక్రపాణి, సారంపల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా సారంపల్లి వాసుదేవ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో చక్రపాణి మాట్లాడారు. ఎనిమిదేళ్ల కిందట బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేదలకు అనేక భ్రమలు కల్పించి వారి పార్టీలో చేర్పించుకున్నారని, వారంతా ఇప్పుడు తిరిగి పార్టీలోకి రావడం సంతోషంగా ఉందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పదేళ్లుగా... పేదలపై భారాలు మోపుడంతో పాటు నిరుద్యోగం, పేదరికం, ధరలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిఎస్‌టి పేరుతో పేదలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులపై పన్నులు వేసిందని, బడాబాబులు ఉపయోగించే విలాస వస్తువుల ధరలు తగ్గించిందని విమర్శించారు. దేశభక్తి ముసుగులో ప్రభుత్వ సంస్థలని కార్పొరేట్ వ్యక్తులకు అమ్మేస్తున్నారని అన్నారు. వీటిపై ప్రజల దృష్టిని మరల్చడం కోసం కులం, మతం పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని తెలిపారు. 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగా ప్రకటించారని, అదే జరిగితే దేశంలో ప్రజాస్వామ్యం మంటగలుస్తుందని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కావాలంటే బిజెపిని ఈ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న, గొడుగు వెంకట్, మంద సంపత్ నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసంగ్ వై షర్పకు వినతి పత్రం అందజేస్తున్న పిఆర్‌టియుటిఎస్ నాయకులు

త్వరలోనే టెట్ సమస్యకు పరిష్కారం

- పిఆర్‌టియుటిఎస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియకు అడ్డంకిగా మారిన టెట్ అర్హత సమస్యకు త్వరలోనే పారిష్కారం లభిస్తుందని పిఆర్‌టియుటిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి తెలిపారు. టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఎన్‌సిటిఇ సభ్య కార్యదర్శి కేసంగ్ వై షెర్పను వారు గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎస్‌జిటి నుంచి పిఎస్‌హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్ నుంచి జిహెచ్‌ఎంగా పదోన్నతి పొందుటకు టెట్ ఉత్తీర్ణత అవసరం లేదని వారు తెలిపారు. ఎస్‌జిటి నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందుటకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి అని పేర్కొన్నారు. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించనందున ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పిస్తూ టెట్ అర్హత పొందుటకు ఐదేళ్ల కాలపరిమితిని అనుమతించే విషయంలో తగు సూచనలు జారీ చేస్తామంటూ ఆమె హామీ ఇచ్చారని తెలిపారు.

కాలిపోయిన మొక్కజన్న పంట

రేండ్లగూడ శివారులో అగ్నిప్రమాదం

కాలిపోయిన మొక్కజొన్న పంట

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామ శివారులో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు చెలరేగడంతో గ్రామస్తులు వెంటనే నీటితో ఆర్పడానికి ప్రయత్నం చేశారు. అయినా మంటలు చల్లారకపోవడంతో 100కు డయల్ చేయగా పోలీస్‌లు అప్రమత్తమై ఫైర్ సిబ్బందిని రప్పించి మంటలను ఆర్పారు. అగ్ని ప్రమాదంలో ముడికె ఐలయ్యకు సంబంధించిన ఆరబోసిన మక్కలు, 11 పైపులు, తొట్ల నారాయణకు చెందిన 30 పైపులు, సంధవేణి లింగన్నవి 15 పైపులు కాలిపోయాయి. సంఘటన స్థలాన్ని ఏఈఓ త్రిసంధ్య పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

కెసిఆర్ ప్రచారంపై నిషేధం మోడీ, రేవంత్ కుట్రే..!

- ఫేక్ వీడియోలు ఇసికి కనిపించడం లేదా?
- ఎన్ని నిషేధాలు పెట్టినా 16 సీట్లు మావే : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్‌రెడ్డి

మోడీ, రేవంత్ కుట్రలో భాగంగానే బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రచారంపై నిషేధం విధించారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మోడీ, రేవంత్‌రెడ్డి విద్వేష ప్రసంగాలు, ఫేక్ వీడియోలు ఇసికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు నేత కార్మికులను అవమానకరంగా మాట్లాడటంపై స్పందించిన కేసీఆర్ మాటలను వక్రీకరించారని అన్నారు. కెసిఆర్ బస్సు యాత్రతో రేవంత్, మోడీకి వణుకు మొదలైందని విమర్శించారు. చోటే బాయ్.. బడే భాయ్ ఇద్దరూ కుట్ర చేసి కేసీఆర్ ప్రచారం ఆపాలని చూస్తున్నారని అన్నారు. కెసిఆర్‌ని అడ్డుకోవాలనుకుంటే.. ప్రచారానికి మించి రెట్టింపు ప్రజా మద్దతు వస్తుందని చెప్పారు. మోడీ విద్వేష ప్రచారం ఇసికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఫేక్ వీడియోలు ప్రచారం చేసిన రేవంత్‌కేమో నోటీసులతో సరిపెట్టారని, తమ సోషల్ మీడియా ఇన్‌చార్జి క్రిశాంక్‌ను మాత్రం అరెస్టు చేశారని, తమ అధినేత కెసిఆర్ ప్రచారంపై నిషేధం విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి రౌడిగా మాట్లాడిన రేవంత్ స్వేచ్ఛగా తిరుగుతుంటే కెసిఆర్‌ని మాత్రం ఇంటికి పరిమితం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ఢిల్లీ మూటలపై సమాచారం ఉంటే మోడీ ఎందుకు కేసులు పెట్టడం లేదని, ఆయన అవినీతి గురించి తెలిసినా విచారణ సంస్థలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. కెసిఆర్ లేవనెత్తుతున్న ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేసేందుకు డ్రామాలు ఆడుతున్నారన్నారు. ఇలాంటి నిషేధాలు ఏవీ కెసిఆర్‌ను ఆపలేవని, 16 సీట్లు తమవే అని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్‌కు మద్దతుగా నేతన్నలు కదిలి వస్తున్నారని చెప్పారు. ఓటుకి నోటు కేసు ఇక్కడే ఉంటే ప్రభావితం చేస్తారని అనుమానం ఉందన్నారు. అందుకే ఇతర రాష్ట్రంలోకి మార్చాలని కోరామన్నారు. కోర్టు నుంచి సరైన నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

నల్లగొండ, వరంగల్, ఖమ్మం.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

- 27న పోలింగ్, జూన్ 5న ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. గత నెలలో షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేయగానే ఎన్నికలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ నెల 9 వరకు సెలవు దినాలు మినహా, మిగతా అన్ని పని దినాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 10న వాటి పరిశీలిస్తారు. నామినేషన్ల ఉప సంహరణకు ఈ నెల 13 వరకు అవకాశం ఉంది. 27న పోలింగ్, జూన్ 5న ఓట్ల లెక్కింపు జరగనుంది. 12 జిల్లాల పరిధిలో విస్తరించిన ఈ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులెవరైనా నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది.

4,61,806 మంది ఓటర్లు

ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఇక్కడినుంచి గతంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. అధికార కాంగ్రెస్ తమ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌ను ప్రకటించింది. బిఆర్ఎస్, బిజెపిలు ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. కాగా ప్రధాన పార్టీలతో పాటు ఈ సారి పలువురు ఇండి పెండెంట్లుగా బరిలో ఉంటారని భావిస్తున్నారు.

చెరుకు రైతులకు శుభవార్త

- త్వరలో తెరుచుకోనున్న నిజాం చక్కెర పరిశ్రమ
- కొలిక్కి వచ్చిన సర్కార్ ప్రయత్నాలు
- వన్‌టైం సెటిల్మెంట్ కింద రూ.42 కోట్లు విడుదల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో చెరుకు పండించే రైతులకు త్వరలో తీపి కబురు అందనుంది. దశాబ్ద కాలంగా మూత పడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలకు మహర్దశ పట్టనుంది. ఎన్నికల ముందిచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే వాటి పునరుద్ధరణపై దృష్టి పెట్టింది. మూతపడ్డ చక్కెర పరిశ్రమలను తెరిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలకనుగుణంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో జనవరిలో మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటైంది. దేశంలో వస్తున్న సాంకేతికత, అధునిక మార్కెటింగ్, ముడి సరుకు లభ్యత తదితర అంశాలపై కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. పాత పద్ధతిలో కాకుండా ఇప్పుడున్న మార్కెట్‌కనుగుణంగా పరిశ్రమను నడిపించాలనే నిర్ణయానికి వచ్చింది. ఈ క్రమంలో అటు బ్యాంకర్లతోనూ, ఇటు రైతులతోను చర్చలు జరిపి వాటి అప్పులు, బకాయిలపై సబ్‌కమిటీ లెక్కలు తీసింది. బోధన్, ముత్యంపేటలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణకు చేయాల్సిన వ్యయంపై అంచనా వేసిన సర్కార్ ముందు బ్యాంకర్లకు పాత బకాయిలు చెల్లించాలని నిర్ణయించింది. వన్ టైమ్ సెటిల్మెంట్‌కు బ్యాంకర్లు సమ్మతించటంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.43 కోట్లు విడుదల చేసింది. సెప్టెంబర్ 17లోపు చక్కెర పరిశ్రమను పునరుద్ధరిస్తామని ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలోనే అందుకు వడివడిగా అడుగులు పడ్డట్టు సమాచారం. సర్కార్ చొరవతో దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న నిజాం షుగర్ ఫ్యాక్టరీలు త్వరలో తెరుచుకోనున్నాయి. ఈ పరిశ్రమలు తిరిగి ప్రారంభమైతే నిజామాబాద్, కోరుట్ల, తదితర ప్రాంతాల చెరుకు రైతులకు ఎంతో ఊరట లభించనుంది.

మైనారిటీ గురుకులంలో పొలి'ట్రిక్స్'!

- డిప్యూటీ సిఎంని బురిడీ కొట్టించిన ఇద్దరు లెక్చరర్లు
- బెదిరించి విద్యార్థుల చేత ఓ అధ్యాపకురాలిపై ఫిర్యాదు
- మైనారిటీ సొసైటీకి సైతం తప్పుడు నివేదికలు..!
- విచారణలో వెలుగు చూసిన వాస్తవాలు..
- మానసిక క్షోభతో బాధిత లెక్చరర్ అనారోగ్యం పాలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

అశ్వారావుపేట మైనారిటీ గురుకుల కళాశాలలో పని చేసే ఇద్దరు లెక్చరర్లు ఏకంగా డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్కనే బురిడీ కొట్టించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (టిఎంఆర్ఇఐఎస్)ని సైతం తప్పుదోవ పట్టించినట్టు తెలుస్తోంది. తమ స్వార్థం కోసం విద్యార్థులను బెదిరించి డిప్యూటీ సిఎంకు తప్పుడు కంప్లయింట్స్ రాయించారని సమాచారం. తాము చెప్పినట్టు చేయకపోతే ప్రాక్టికల్ మార్కులు వేయమని విద్యార్థినులను బెదిరించినట్టు విచారణలో వెలుగు చూసింది. ఈ ఘటనతో బాధిత లెక్చరర్ మానసిక క్షోభతో తీవ్ర అనారోగ్యానికి గురై.. కొద్దిరోజుల పాటు కోమాలోనే ఉన్నారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటుండటంతో అసలు విషయాలు బయటకు వస్తున్నాయి. దాంతో విషయం బయటకు రాకుండా ప్రిన్సిపాల్, ఆర్ఎల్‌సి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు సమాచారం.

ఏమి జరిగింది..

అశ్వారావుపేట మైనారిటీ గురుకుల కళాశాలలో తెలుగు లెక్చరర్, వైస్ ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న కవితపై వ్యక్తిగత కక్షతో అదే కళాశాలలో ఇంగ్లీష్, ఫిజిక్స్ లెక్చరర్లు పి స్వప్న, బి నీరజ కళాశాలలో కొంతమంది ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులతో జనవరి 6న డిప్యూటీ సిఎంకు ఫిర్యాదు చేయించారు. లెక్చరర్ కవిత తమను వేధింపులకు గురిచేస్తోందని, అనరాని మాటలు అంటోందని తమకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని విద్యార్థినుల చేత భట్టివిక్రమార్కకు లేఖ రాయించారు.

దీనిపై స్పందించిన డిప్యూటీ సిఎం కవితపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని టిఎంఆర్ఇఐఎస్‌ను ఆదేశించారు. దాంతో రంగంలోకి దిగిన టిఎంఆర్ఇఐఎస్ అధికారులు అశ్వారావుపేట గురుకుల కళాశాలలో విచారణ నిర్వహించారు. ఈ విచారణలో విద్యార్థినులు విస్తుగొల్పే విషయాలను అధికారులకు వివరించారు.

బెదిరించి ఫిర్యాదు చేయించారు..!

వైస్ ప్రిన్సిపల్ కవిత తమను ఎప్పుడూ వేధించలేదని, ఎటువంటి ఇబ్బందీ పెట్టలేదని రాతపూర్వకంగా రాసిచ్చారు. విద్యార్థినుల విచారణను అధికారులు వాయిస్ రికార్డు సైతం చేశారు. ఇంగ్లీష్ లెక్చరర్ స్వప్న, ఫిజిక్స్ లెక్చరర్ నీరజ ఇద్దరూ తమపై ఒత్తిడి తెచ్చి, బెదిరించి లెటర్ రాయించారని చెప్పారు. తమకు రాయటం రాకపోతే వాళ్లే రాసి దాన్ని చూసి తమ హ్యాండ్ రైటింగ్‌తో రాయమని చెప్పారని, లేకపోతే తమను కాలేజీ నుంచి పంపించి వేస్తామని.. ఎగ్జామ్స్‌లో ఫెయిల్ చేస్తామని బెదిరించారని అధికారులకు చెప్పారు. చేసేది లేక వాళ్లు చెప్పిన విధంగా ఫిర్యాదు రాసి ఇచ్చామని చెప్పారు. తాము రాసిన కంప్లయింట్ కాపీలను ఇంగ్లీష్ లెక్చరర్ స్వప్న, ఫిజిక్స్ లెక్చరర్ నీరజ ఎవరికి పంపారో తమకు తెలియదని విద్యార్థినులు అధికారుల ఎదుట వాపోయారు. ఇంగ్లీష్, ఫిజిక్స్ లెక్చరర్లు తమను ఎలా బెదిరించారో విద్యార్థినులు లిఖితపూర్వకంగా ఖమ్మం ఆర్ఎల్‌సి అరుణకుమారికి అందజేశారు.

మానసిక క్షోభతో తెలుగు లెక్చరర్ అనారోగ్యం పాలు..

ఈ ఊహించని పరిణామంతో కళాశాల తెలుగు లెక్చరర్, వైస్ ప్రిన్సిపల్ కవిత తీవ్ర భయభ్రాంతులకు గురై అనారోగ్యం పాలయ్యారు. విజయవాడలో ప్రముఖ మానసిక వైద్యులు ఆమెను పరీక్షించి మానసికంగా కృంగిపోవడంతో బ్రెయిన్, మెడ, వెన్నుపూస సంబంధిత భాగాలు దెబ్బతిన్నాయని వివరించారు. ఇప్పుడిప్పుడే ఆమె అనారోగ్యం నుంచి కోలుకుంటున్నారని తెలిపారు.

అన్ని ఆధారాలున్నా చర్యలు తీసుకోని అధికారులు..

ఇంగ్లీష్, ఫిజిక్స్ లెక్చరర్లు విద్యార్థినులను పక్కదోవ పట్టించి ఫిర్యాదు చేయించినట్టు అన్ని ఆధారాలున్నా మైనార్టీ సొసైటీ అధికారులు ఇప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఆ సమయంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఉండటంతో 'మార్చి 14 వరకు ఆగండి మీకు న్యాయం చేస్తామని' సొసైటీ అధికారులు కవితకు హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇద్దరు లెక్చరర్‌లను ప్రిన్సిపల్ సంగీత మార్చి 14న రిలీవ్ చేసి కళాశాల నుంచి బయటకు పంపించి వేశారు. రిలీవ్ చేశాను కాబట్టి ఎటువంటి చర్యలు తీసుకోలేమని ప్రిన్సిపల్ చెప్తుండటాన్ని కవిత తప్పు పట్టారు. ఈ విషయంలో తనకు తగు న్యాయం చేయాలని ఆమె కోరుతున్నారు.

రిజైన్ చేసి వెళ్లారు.. ఇక ఎలాంటి చర్యలు తీసుకోలేము.. - అరుణకుమారి, ఆర్ఎల్సీ, ఖమ్మం

ఈ ఘటనకు కారణమైన ఇంగ్లీష్ లెక్చరర్ ఇప్పటికే రిజైన్ చేసి వెళ్లారు. ఫిజిక్స్ అధ్యాపకురాలి పాత్ర నామమాత్రంగా ఉన్నట్టు విచారణలో తేలింది. దీనిపై సెక్రటరీ విచారణ నిర్వహించారు. ప్రధానంగా ఇంగ్లీషు లెక్చరర్ మాత్రమే మాపై ఒత్తిడి చేశారని.. ఫిజిక్స్ లెక్చరర్ ఆ సమయంలో అక్కడ ఉండి.. ఆమెకు అనుకూలంగా మాట్లాడుతూ వచ్చారు కానీ మమ్మల్ని ఎలాంటి ఇబ్బంది పెట్టలేదని విద్యార్థులు చెప్పారు. అయినప్పటికీ ఆమె కూడా రిలీవ్ అయినట్టు సమాచారం ఉంది.